నమస్తే తెలంగాణ

# అభివృద్ధిని చూసి ఓర్వలేకే విమర్శలు

- మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు
- ఎన్టీఆర్‌నగర్‌లో ఇంటింటా ప్రచారం



మంచిర్యాల టౌన్ : ఎన్టీఆర్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు

మంచిర్యాలటౌన్, అక్టోబర్ 22 : బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తూ విమర్శలకు దిగుతున్నాయని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు. పట్టణంలోని ఏడోవార్డు ఎన్టీఆర్ నగర్‌లో ఆదివారం పర్యటించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటా తిరుగుతూ వివరిస్తూ ముందుకెళ్లారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో అత్యద్భుతంగా ఉందని, మూడోసారి అధికారంలోకి రాగానే కొత్తగా పేర్కొన్న పథకాలను అమలు చేస్తారమన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ప్రేంసాగర్‌రావు బ్యాంకులకు రూ. 800 కోట్లు అప్పు ఉన్నాడని, ఇక అతను ప్రజలకు ఏమి సేవచేస్తాడని అన్నారు. బీఆర్‌ఎస్ అధికారంలో ఉంది కాబట్టే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, ఈ విషయాన్ని అందరూ గమనించాలని కోరారు. ఒకవేళ మీ ఓటు ఇతర పార్టీలకు వేస్తే మీరు కష్టాల్లో పడినట్లేనని, కరెంట్, నీళ్లు ఇవ్వరని, పథకాలన్నింటికీ మంగళం పాడుతారని అన్నారు. ప్రజలంతా ఆలోచించి కారు గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు గాదె సత్యం, వార్డు కౌన్సిలర్ ప్రకాశ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



హాజీపూర్ : ముల్కల్ల మాజీ సర్పంచ్, ఎంపీటీసీ బేర ప్రభాకర్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

### సంక్షేమ పథకాలకు ఆకర్శితులై చేరికలు

హాజీపూర్, అక్టోబర్ 22 : బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్శితులై బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు ముల్కల్ల గ్రామ మాజీ సర్పంచ్, ఎంపీటీసీ బేర ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్‌కు చెందిన మాజీ సర్పంచ్, ఎంపీటీసీ వార్డు సభ్యుడు కిషన్, తన అనుచరులతో కలిసి బీఆర్‌ఎస్‌లో చేరగా, వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ మండలాధ్యక్షుడుఎ మొగిళి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముల్కల్ల గ్రామ సర్పంచ్ మంచాల శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షుడు కుడుక సత్యం, నాయకులు తిరుపతి యాదవ్ పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌లోకి పీఏసీఎస్ డైరెక్టర్

సీసీసీ నస్పూర్, అక్టోబర్ 22: నస్పూర్‌కు చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ కొయ్యాల కొమురయ్య ఎమ్మెల్యే దివాకర్‌రావు సమక్షంలో ఆదివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. కొమురయ్య బీఆర్‌ఎస్ నుంచి ఇటీవలే కాంగ్రెస్‌లో చేరారు. అయితే ఆ పార్టీలో చేరినప్పటికీ, సొంత పార్టీని వీడడం ఇష్టం లేకపోవడంతో తిరిగి బీఆర్‌ఎస్‌లోకి వచ్చినట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే గెలుపుకోసం కష్టపడి పనిచేస్తానని అన్నారు. నస్పూర్‌కు చెందిన నాయకులు కొప్పర్తి రాజం, జాబ్రిగౌస్, కొయ్యాల రమేశ్ ఉన్నారు.

### ఎమ్మెల్యే కోనప్ప సమక్షంలో చేరిక

కౌటాల, అక్టోబర్ 22 : మండలంలోని శీర్షా గ్రామానికి ఆయా పార్టీల కార్యకర్తలు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సమక్షంలో ఆదివారం బీఆర్‌ఎస్‌లో చేరగా, ఎమ్మెల్యే వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ గొల్ల కుర్మల ఆర్థికాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ఎనలేని కృషి చేసిందన్నారు. ఇదిలాఉంటే పలువురు కార్యకర్తలు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నామినేషన్ వేసేందుకు సేకరించిన రూ. 5500 కోనప్పకు అందజేశారు.



కౌటాల : బీఆర్‌ఎస్ చేరిన వారితో సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప



ఆసిఫాబాద్ టౌన్ : పట్టణంలో పారా మిలటరీ దళాలతో కలిసి కవాతు నిర్వహిస్తున్న ఎస్పీ సురేశ్ కుమార్

# ప్రశాంత ఎన్నికలకు ప్రజలు సహకరించాలి

- కుమ్రం భీం ఆసిఫాబాద్ ఎస్పీ కే సురేశ్ కుమార్
- కేంద్ర బలగాలతో కలిసి జిల్లాకేంద్రంలో కవాతు

ఆసిఫాబాద్ టౌన్, అక్టోబర్ 22 : జిల్లాలో నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలంతా సహకరించాలని ఎస్పీ కే సురేశ్ కుమార్ అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద పారా మిలిటరీ దళాల ఫ్లాగ్ మార్చ్‌ను ఆదివారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర బలగాలతో కలిసి అంబేద్కర్ చౌక్, మజీద్ మహల్లా, బ్రాహ్మణవాడ, కసాబ్‌వాడీ, సందీప్ నగర్, వీధుల గుండా కవాతు నిర్వహించారు. అనంతరం పారామిలటరీ దళాలకు ఎన్నికలకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. జిల్లాలో మొత్తం 597 పోలింగ్ కేం ద్రాలు ఏర్పాటు చేశారన్నారు. ఇందులో నార్మల్ 432, క్రిటికల్ 92, ఎల్‌డబ్ల్యూఈ 73 పోలింగ్ కేంద్రాలుగా ఉన్నట్లు గు ర్తించామన్నారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్ డీఎస్పీ వెంకటరమణ, సీఐలు రాజు, శ్రీనివాస్, నరేందర్, మల్లేశ్, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

**నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి**

కాగజ్‌నగర్, అక్టోబర్ 22: అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజ లు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ ఎస్పీ సురేశ్‌కుమార్ అన్నారు. కేంద్ర పారా మిలటరీ బలగాలతో కలిసి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ఆదివారం కవాత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా జరిగేందుకు జిల్లాకు రెండు కేంద్ర బలగాలు వచ్చాయన్నారు. ఒక బలగాన్ని సిర్పూర్ నియోజకవర్గానికి కేటాయించామని పేర్కొన్నారు. జిల్లాలోని పలు గ్రామాల్లోనూ కవాత్ నిర్వహిస్తామని చెప్పారు. ఓటు హక్కు పారదర్శకంగా వినియోగించుకునేలా జిల్లా పోలీసులు అండగా ఉంటారన్నారు. కార్యక్రమంలో కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్, సీఐలు బుద్ధే స్వామి, నాగరాజు, ఎస్ఐలు, పారా మిలటరీ బలగాలు పాల్గొన్నారు.



కాగజ్‌నగర్ : కాగజ్‌నగర్ పట్టణంలో కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు, ఎస్పీ

# వైభవంగా గంగనీళ్ల జాతర

- గోదావరిలో అమ్మవారి ఆభరణాలకు అభిషేకం
- ఊరూరా మంగళ హారతులతో మహిళల పూజలు

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 22: సారంగపూర్ మండలంలోని అడెల్లి మహాపోచమ్మ ఆలయాన్ని మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఏటా గంగనీళ్ల జాతర వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. దిలావర్‌పూర్ మండలం సాంగ్వి గ్రామంలోని గోదావరి నదికి కాలినడకన వెళ్లి, నగలు శుద్ధి చేసుకుని వస్తారని తెలిపా రు. గంగనీళ్ల జాతర ముగింపు సందర్భంగా వచ్చిన భక్తులకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

దిలావర్‌పూర్, అక్టోబర్ 22: అడెల్లి పోచమ్మ గంగానీళ్ల జాతర ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని సాంగ్వి గ్రామ పరసర ప్రాంతంలో ఉన్న గోదావరిలో అడెల్లి పోచమ్మ అమ్మవారి నగలకు అభిషేకం నిర్వహించారు. అక్కడే గ్రామస్తులు వివిధ గ్రామాల నుంచి భక్తులు పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి అమ్మవారి నగలతో ప్రారంభమైన శోభాయాత్ర కంజర్, బన్సపల్లి, దిలావర్‌పూర్, మాడెగాం, గ్రా మాల మీదుగా కొనసాగింది. దిలావర్‌పూర్‌లో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి స్వాగతం పలికారు. గ్రామస్తు లు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. యువకులు, శివసత్తులు నృత్యాలు చేశా రు. నిర్మల్ రూరల్ సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.



దిలావర్‌పూర్ : అమ్మవారి నగల శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

# సోమగూడెం శివారులో చెక్ పోస్ట్

- సీ కంపెనీ 213 మహిళా బెటాలియన్‌తో నిఘా
- మందమర్రి సీఐ మహేందర్ రెడ్డి



కాసిపేట : నూతన చెక్ పోస్ట్ వద్ద కారును తనిఖీచేస్తున్న సీఐ మహేందర్ రెడ్డి, పోలీసులు

కాసిపేట, అక్టోబర్ 22 : కాసిపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని సోమగూడెం శివారు టోల్‌గేట్ సమీపంలో చెక్‌పోస్ట్ ఏర్పాటు చేసినట్లు మందమర్రి సీఐ మహేందర్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రామగుండం సీపీ రెమా రాజేశ్వరి ఆదేశాల మేరకు, మంచిర్యాల డీసీపీ సుధీర్ కేకన్ ఉత్తర్వులతో బెల్లంపల్లి ఏసీపీ సదయ్య పర్యవేక్షణలో అక్రమంగా డబ్బు, మద్యం సరఫరాతో పాటు ఓటర్లను ప్రలోభపెట్టే వాటిపై నిత్యం నిఘా ఏర్పాటుకు సీ కంపెనీ 213 మహిళా బెటాలియన్ సిబ్బందితో చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామని, ప్రత్యేక బృందాలు సర్కిల్ పరిధిలో ఆకస్మిక తనిఖీ చేస్తున్నాయన్నారు. తనిఖీల్లో కాసిపేట ఎస్ఐ గంగారాం, మహిళా బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.